# ప్రజావాణికి 72 పిర్యాదులు







ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి

జోగులాంబ నారాయణపేట

మంగళవారం 14 అక్టోబర్ 2025

పేజీలు : 10


# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు




రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ (రెవిన్యూ) తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్ల గురించి సోమవారం హైదరాబాదు నుంచి కన్స్యూమర్ అఫైర్స్ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్టీఫెన్ రవీంద్ర అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఐకెపి తరపున 70, పిఎసిఎస్ కు సంబంధించి 09, మెప్మా తరపున 05 మొత్తం 84 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2.11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.




# ప్రతి నెలా రెగ్యులర్ గా వసతి గృహాలను తనిఖీ చేయాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలను ప్రతి నెల రెగ్యులర్ గా తనిఖీ లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు వారికి కేటాయించిన సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు, కె.జి.బి.వి లను ప్రతి నెల మొదటి వారం తనిఖీ లు నిర్వహించాలని, తనిఖీ రిపోర్ట్ ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులను మెరుగుపరచాలని, ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



# ఇంటర్ విద్యార్థిని అత్మహత్య

## కలెక్టర్ విచారణ

మహబూబ్ నగర్ రూరల్ మండలం రామిరెడ్డి గూడ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియర్ మొదటి సంవత్సరం చదువుతున్న యు.ప్రియాంక సోమవారం ఉదయం 7.10 నిమిషాల ప్రాంతంలో గురుకుల కళాశాల హాస్టల్ బాత్ రూం కిటికీ కి ఉరి వేసుకుని చనిపోయిన ఘటన పై అధికారులతో విచారణ జరుపనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమ వారం ఉదయం 10.15 గంటల ప్రాంతంలో ఆమె మృత దేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కి తీసుకురావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో విద్యార్థిని మృత దేహాన్ని ఉంచిన ఐ సి. యు వార్డ్ కు వెళ్ళి విద్యార్థిని తండ్రి యు.నాగయ్య ను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

# 26 వేల మంది దళిత గిరిజన విద్యార్థులు చదువుకు దూరమై.

**కొల్లాపూర్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి.** రోడ్డున పడ్డ 26 వేల మంది ఎస్సి ఎస్టీ బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థులు. 220 కోట్ల బకాయిలను రెండేళ్ల నుండి చెల్లించని రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించేంతవరకు పాఠశాలల్లోకి పిల్లలను రానివ్వమని దళిత సంఘాలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, అక్టోబర్ 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలువిద్యార్థుల సమస్యల పైన పోరాటాలు చేస్తూనే ఉన్నారు అయినా ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు స్పందన లేదు, కొల్లాపూర్లో ఉన్న దళిత గిరిజన ప్రజాసంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకోవాలని రాష్ట్ర సంఘం పిలుపునిచ్చారు.జిల్లావ్యాప్తంగా ఉన్న దళిత,గిరిజన,విద్యార్థి,ప్రజా సంఘాల నాయకులు హాజరుకావాలని తెలంగాణ గిరిజన సంఘం, కెవిపిఎస్ ఎస్ఎఫ్ఐ వివిధ దళిత సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన పేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రజా సంఘాలను కృషి చేయాలని పిలుపునిచ్చారు, గతంలో 25 క్రితం బెస్ట్ అవైలబుట్ స్కీంను ప్రాథమిక తరగతిలో ఒక్కో విద్యార్థికి ఏటా రూ.28.000, ప్రాథమికోన్నత తరగతిలో వసతితో కలిసి రూ.42,000 చొప్పున చెల్లిస్తారని దళిత సంఘాలు అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎంపిక చేసిన 230 ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య,భోజనం, పుస్తకాలు, బట్టలు, వసతి కల్పిస్తున్నారాని తాలూకా దళిత సంఘాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిధులను చెల్లించడం వలన ఈ పథకం సజావుగా సాగుతూ వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 220 కోట్ల రూపాయలను ప్రైవేటు పాఠశాలలకు బకాయి పడిందని అన్నారు. దళిత గిరిజన విద్యార్థి సంఘాలు గత ఏడాది కాలంగా ప్రభుత్వానికి పలుసార్లు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా కాలయాపన చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాఠశాలలకు బకాయిలను చెల్లించకపోవడంతో కల్పించలేకపోతున్నామని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్ 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యార్థుల సమస్యల పైన సమ్మె చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులను పాఠశాలల్లోకి అనుమతించకపోవడంతో పాఠశాలల యాజమాన్యం విద్యార్థులను పాఠశాలల బయటే ఉంచుతున్నారు విషయం తెలిసిన తల్లిదండ్రులు కూడా పిల్లలతో పడి కాపులు కాస్తున్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది దళిత,గిరిజన విద్యార్థులు చదువుకు దూరమై రోడ్డున పడడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం. కనీసం మానవత్వం



లేకుండా వ్యవహరిస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వానికి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అధికార బలంతో కాంట్రాక్టర్లు, బడ బాబులకు వేలకోట్ల రూపాయలు నిధులను విడుదల చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దళిత,గిరిజన పేద విద్యార్థుల ఫీజులు చెల్లించకపోవడం అత్యంత బాధాకరమైన విషయం. బెస్ట్ అవైలబుల్ స్కీము చరిత్రలోనే ఎస్టీ, ఎస్సీ విద్యార్థులకు ఇలాంటి అవమానం ఎదు రుకావడం రాష్ట్రంలో ఇదే మొదటిసారి కావడం గమనార్హం. గత వారం రోజులనుగా పాఠశాలలకు వెళ్లకుండా రోడ్డున పడ్డ దళిత గిరిజన విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయడంలో ఆర్థిక శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన శాఖా మంత్రులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.దళిత,గిరిజన శాసనసభ్యులు తక్షణం స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విడుదల చేయించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించలేని ఎడల ప్రజా సంఘాల నాయకులు ఉద్యమ కార్యాచరణ చేపడతామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు.తెలంగాణ గిరిజన.టి జి ఎస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం. కె వి పి ఎస్ భారత విద్యార్థి ఫెడరేషన్. ఎస్ఎఫ్ఐ దళిత సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ అక్టోబర్ 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి నిర్వహించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి. ఓ నర్సింహులు, ఆర్.డి.ఓ నవీన్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి



తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 72 పిర్యాదులు



**గద్వాల అక్టోబర్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (72) ఫిర్యాదులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థిని అత్మహత్య

కలెక్టర్ విచారణ



**మహబూబ్ నగర్ అక్టోబర్ 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ రూరల్ మండలం రామిరెడ్డి గూడ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియర్ మొదటి సంవత్సరం చదువుతున్న యు.ప్రియాంక సోమవారం ఉదయం 7.10 నిమిషాల ప్రాంతంలో గురుకుల కళాశాల హాస్టల్ బాత్ రూం కిటికీ కి ఉరి వేసుకుని చనిపోయిన ఘటన పై అధికారులతో విచారణ జరుపనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమ వారం ఉదయం 10.15 గంటల ప్రాంతంలో ఆమె మృత దేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కి తీసుకురావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో విద్యార్థిని మృత దేహాన్ని ఉంచిన ఐ సి. యు వార్డ్ కు వెళ్ళి విద్యార్థిని తండ్రి యు.నాగయ్య ను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. సంఘటన గురించి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వాణిశ్రీ తో మాట్లాడి తెలుసుకున్నారు. అదేవిదంగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రంగా అజ్మీరా తో మాట్లాడి మృత దేహానికి పోస్ట్ మార్టం నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు






:జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల అక్టోబర్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):**రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ (రెవిన్యూ) తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్ల గురించి సోమవారం హైదరాబాదు నుంచి కన్స్యూమర్ అఫైర్స్ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్టీఫెన్ రవీంద్ర అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఐకెపి తరఫున 70, పిఎసిఎస్ కు సంబంధించి 09, మెప్మా తరపున 05 మొత్తం 84 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఈ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2.11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన గన్ని సంచులు, తూకాలు, తేమ నిర్ధారణ యంత్రాలు, తదితర కొరత లేకుండా చూస్తామన్నారు. గతేడాది ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వచ్చిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ సీజన్లో తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ, మండల, పిపిసి స్థాయిలోనూ సూపర్వైజర్స్ టీమ్స్ ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, ఇన్చార్జి డిఏఓ జగ్గు నాయక్,మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, జిల్లా కోపరేటివ్ అధికారి శ్రీనివాసులు, డిటిఓ వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెలా రెగ్యులర్ గా వసతి గృహాలను తనిఖీ చేయాలి



: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ అక్టోబర్ 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలను ప్రతి నెల రెగ్యులర్ గా తనిఖీ లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు వారికి కేటాయించిన సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు, కె.జి.బి.వి లను ప్రతి నెల మొదటి వారం తనిఖీ లు నిర్వహించాలని, తనిఖీ రిపోర్ట్ ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులను మెరుగుపరచాలని, ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మెనూ పాటించాలని, మెనూ పాటించకుంటే తనిఖీ లో గమనించిన లోపాలపై షోకాజ్ జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 16 న రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి ఈ నెల 16 న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహబూబ్ నగర్ జిల్లా కు రానున్నారని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి అనంతరం రాష్ట్ర గవర్నర్ ఈ నెల 16 న ఉదయం 11 గంటలకు మధ్యాహ్నం 12.30 గంటల వరకు మహబూబ్ నగర్ పాలమూరు యూనివర్సిటీ చాన్సలర్ గా స్నాతకోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2.10 గంటల నుండి 2.45 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్, టి.బి.అధికారులతో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించనున్నారు. తర్వాత 2.45 గంటలకు రచయితలు, కళాకారులు, ప్రముఖులతో ముఖాముఖి లో పాల్గొంటారని తెలిపారు. గవర్నర్ పర్యటనకు అధికారుల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం లో ప్రోటోకాల్ ఏర్పాట్లు ఆర్.డి.ఓ, తహశీల్దార్, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ అదనపు ఎస్.పి., స్టార్ లు ఏర్పాట్లు డి.ఆర్.డి ఓ., మెప్మా పి.డి, డయాస్ మున్సిపల్ కమిషనర్ లు పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా కు 10 మంది టూరిస్ట్ పోలీస్ లు

జిల్లా పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ.

విధుల్లో చేరుతున్నట్టు రిపోర్ట్ చేసిన టూరిస్ట్ పోలీస్.లు




**కొల్లాపూర్ అక్టోబర్13 ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 80 మంది పోలీస్ లను డిప్యుటేషన్ మీద పర్యాటక శాఖ కు ప్రభుత్వం కేటాయించడం జరిగింది.ఇందులో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా కు 10 మంది టూరిస్ట్ పోలీస్ లను ప్రభుత్వం నియమించిందని నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ పేర్కొన్నారు.కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు విధుల్లో చేరుతున్నట్టు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహకు 10 మంది పోలీస్ లు రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా కల్వారాల నరసింహ మాట్లాడారు.మంత్రి జూపల్లి ఆధ్వర్యంలో పర్యాటక రంగంలో అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని, ప్రభుత్వం కేటాయించిన 10 మంది టూరిస్ట్ పోలీస్ ల సేవలు జిల్లాలో టూరిస్ట్ లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆయనతో పాటు పదిమంది టూరిస్ట్ పోలీసులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు చెస్ బోర్డులను అందజేత.



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాలమూరు ఎన్నారై ఫోరం దాతల సహకారంతో మేడిపల్లి యుగేందర్, దొడ్ల శివకుమార్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల పేద విద్యార్థులకు కోసం చెస్ బోర్డులను మహిపాల్ రెడ్డి వితరణ చేశారు. ఈ సందర్భంగా మైపాల్ రెడ్డి మాట్లాడుతూ చెస్ అనేది మేధస్సును మరియు విభిన్న ఆలోచనలను పెంచుతుంది. తర్వాత ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చి మండలస్థాయి జిల్లాస్థాయి టోర్నమెంట్లు నిర్వహిస్తాము అని వారు అన్నారు. అనంతరం ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ నరసింహ మాట్లాడుతూ క్రీడలు అనేది శరీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాని ఇస్తాయని , మరియు క్రీడలు సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయని, చెస్ ఆడడం వల్ల మెదడు చురుకుగా ఉంటుంది అని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షబ్బీర్ అహ్మద్, వీపనగండ్ల కాంప్లెక్స్ ఇన్చార్జి హెచ్.ఎం. మహేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, నిరంజన్, పి ఈ టి శ్రీకాంత్, శ్రీనివాసులు సిఆర్పి వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ అక్టోబర్ 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ కు గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించవచ్చని, దీనిపై ప్రతి ఒక్కరికీ అవగహన అవసరమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఆర్ (కార్డియో పల్మోనరీ రిససిటేషన్) అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీపీఆర్ పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ప్రజా జీవితంలో అకస్మాత్తుగా కొందరికి కార్డియాక్ అరెస్ట్ జరిగి వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సీపీఆర్‌తో ప్రథమ చికిత్స అందజేస్తే ప్రాణా పాయ స్థితి నుంచి బయట పడుతారన్నారు. ఓ వ్యక్తికి ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు, వైద్య సహాయం అందేలోపు ఛాతీని 30 సార్లు నొక్కి, 2 శ్వాసలు ఇలా 6 సార్లు ఇవ్వడం (30:2 రేషియో) ద్వారా గుండెను సాధారణ స్థితికి తీసుకు రావచ్చని తెలిపారు. కార్డియాక్ హెల్త్ కేర్ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు జిల్లాలోనూ ఈనెల 13 నుంచి 17 వరకు



వారం రోజులపాటు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విధానంపై గ్రామాల నుంచి పట్టణాల దాకా అందరిలోనూ అవగాహన పెంచేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ ఆఫీసర్ లు డా మను ప్రియ, డా.శివకాంత్ లు ప్రయోగపూర్వకంగా సిపిఆర్ ఎలా చేయాలో క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ పద్మజ డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.శశికాంత్, వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన

డాక్టర్ విజయ్ కుమార్.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.సమాచార హక్కు చట్టం, 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, సమాచార హక్కు చట్టం జాతీయ వారోత్సవాల్లో భాగంగా వీపనగండ్ల మండలంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో సోమవారం రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ఎలా అమ లులోకి వచ్చింది, చట్టంతో ప్రజలకు ఉపయోగపడే వివరాలను తెలియజేశారు అదేవిధంగా ఈ చట్టం యొక్క ప్రధాన లక్ష్యం ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపు, మరియు పౌరులకు ఉత్తమ సేవలు కల్పించడమని,ఎవరైన సమాచారం కోసం దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి సత్వరంగా ఇవ్వడానికి ముందంజలో ఉండాలని సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ మరియు



పశు వైద్యశాలకు వచ్చిన రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

: డిఎంహెచ్ఓ పద్మజ

**మహబూబ్ నగర్ అక్టోబర్ 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని డిఎం అండ్ హెచ్ ఓ పద్మజ హెచ్చరించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు ప్రవేటు ఆసుపత్రుల యాజమానులకు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ చేసిన చో మొదటి తప్పుగా రూ.10,000 జరిమాన, 3 సం? జైలు శిక్ష , రెండవ సారి 5సం?ల జైలు శిక్ష 50 వేలు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. ప్రతి ఆసుపత్రిలో లింగ నిర్ధారణకు సంబంధించిన రికార్డులను, రిపోర్టులను సరియైన విధంగా అందుబాటులో ఉంచాలని , ఆసుపత్రులలో విధిగా లింగ నిర్ధారకు సంబంధించి బోర్డులు పెట్టాలని, అబార్షన్లకు సంధించిన వివరాలు విధిగా రికార్డులో నమోదు చేయాలన్నారు. ప్రతి ఆసుపత్రిలో సర్వీసు



చార్జీల బోర్డులను పెట్టలి. ఇట్టి విషయాల్లో ఎటువంటి అలసత్వం వహించిన యాజమాన్యాల పై చర్య తీసు కోబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు రామ్మోహన్ , డాక్టర్ శ్యాముల్, మంజుల, డాక్టర్ నరేష్ చంద్ర డాక్టర్ నరేష్ చంద్ర, వివిధ ఆసుపత్రుల యాజమానులు పాల్గొన్నారు.

## డైలీ వైస్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**72 గంటలు ఐటిడిఏ కార్యాలయం ముందు నిరసన**

**జీవో నెంబర్ 64 రద్దు చేయాలి**

**డైలీ వెజ్ వర్కర్లకు టైమ్ స్కేల్ అమలు చేయాలి**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్**





**నాగర్ కర్నూల్ అక్టోబర్ 13( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 32 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం సమస్య పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు ఐటీడీఏ కార్యాలయంలో 72 గంటల నిరసన కార్యక్రమం చేపడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం దిగి రాకపోతే హైదరాబాదును ముట్టడిస్తామని ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ హెచ్చరించారు. మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయం ముందు డైలీ వేజ్ వర్కర్స్ 72 గంటల నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ హాజరై ప్రారంభం చేస్తూ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 32 రోజుల నుంచి వారి యొక్క గోడును విన్నవించుకుంటున్న ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఎమ్మెల్యేలు ఎంపీల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం చేయకపోతే ఇంకా ఎవడు చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ట్రైబల్ హాస్టల్స్ ఆశ్రమ పాఠశాల లో పని చేస్తున్న డైలీ వర్కర్స్ కు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు వవస్తున్న వేతనాలను తగ్గిస్తూ తీసుకొచ్చిన జీవో 64లో దుర్మార్గమని ఈ జీవోలు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 35 సంవత్సరాలుగా వారి యొక్క శక్తి శ్రమను మొత్తం కూడా హాస్టల్లోనే వేచించి పనిచేసి వాళ్ల చేతులతో వండి పెట్టిన విద్యార్థులు అనేక స్థాయిలలో స్థిరపడ్డారని మా బతుకులు మాత్రం మారడం లేదని వారి బతుకులు లో మార్పు రావాలంటే ప్రభుత్వము ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని లేదా టైం స్కేల్ అన్న ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ పోరాటాన్ని 72 గంటలకు ఆపకుండా తెలంగాణ రాష్ట్ర అంత కూడా ఉధృతం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటిని కూడా ముట్టడిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వాఖ్యణించారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నాయకులు బాలయ్య లక్ష్మీనారాయణ వెంకటేష్ కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ మద్దతుగా మాట్లాడారు డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ నాయకులు సురేందర్ భరత జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వతాలు హెూమ్ ప్రకాష్ ఎల్లమ్మ పద్మ నీల మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఆన్ లైన్ లో వ్యాసరచన పోటీలు

జిల్లా ఎస్పీ డి. జానకి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 13.** మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఆన్ లైన్ లో వ్యాసరచన పోటీ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డి. జానకి సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఆన్‌లైన్ లో వ్యాసరచన పోటీలో ఎస్సే రైటింగ్ నిర్వహించబడుతుంది అని అన్నారు. ఈ పోటీల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో నిర్వహించబడతాయి. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28వ తేదీ లోపు సమర్పించాలని అన్నారు. ఈ వ్యాసరచన పోటీలో పాల్గొనే విద్యార్థులు పేరు విద్యార్థుల వ్యాసాన్ని పేపర్ పై రాసి దానికి ఒక ఫోటో లేదా పిడిఎఫ్ రూపంలో మెయిల్ కు పెట్టాలని 500 పదాలకు మించకుండా రాయాలని అన్నారు. ఉత్తమంగా ఎంపికైన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు ఆమె తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయని అన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లా. రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించుకోవాలని తెలిపారు.

## అసంపూర్తిగా కాలిన యువతి శవం లభ్యం.



**కొల్లాపూర్ అక్టోబర్ 13 ప్రజాజ్యోతి.** పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామ సమీపంలో ఉన్న చింతరాలయ గట్టు వద్ద గుర్తుతెలియని యువతి అసంపూర్తిగా కాలిన శవం లభ్యమైనది. సమాచారం అందుకున్న ఎస్ఐ రామన్ గౌడ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. యువతి శరీరంపై పైజామా చేతులకు గాజులు కాళ్లకు పట్టీలు ఉన్నట్లు ఎస్సై గుర్తించారు. యువతిని అత్యాచారం చేసి కాల్చి చంపి ఉంటారని అనుమానం వ్యక్తం అవుతుంది. ఇదే సంఘటన స్థలంలో గతంలో బాలుడిని హత్య చేసి కాల్చిన ఘటన స్థలం ఇదే అని ప్రజలు దయందోళనకు గురవుతున్నట్లు స్థానిక ప్రజల సమాచారం. తదుపరి విచారణ దర్యాప్తు చేస్తున్నాము ఎస్ఐ రామన్ గౌడ్. వారితో పాటు కానిస్టేబుల్ ఉన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి జరగడం సమాజానికి సిగ్గుచేటు

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 13.** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం. ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం నాడు అత్యవసర పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోరు కృష్ణయ్య హాజరై ఆయన మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవై పైన మధ్యాహ్నం ఒక లాయర్ బూటుతో దాడి చేయడం అనేది సభ్య సమాజం తలదించుకునే చర్యగా భావిస్తున్నామని న్యాయమూర్తికే ఈ విధంగా జరిగిందంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏందని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యను భారత ప్రభుత్వం సుమోటాగా స్వీకరించి తక్షణమే దాడి చేసినటువంటి వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కార్యక్రమంలో గండీడ్ మండల మాజీ జెడ్పిటిసి జంగాల్ల వెంకటయ్య. డప్పు కళాకారుల సంఘం మండల గౌరవ అధ్యక్షులు చిట్లపల్లి మహేందర్. గండీడ్ మండల



అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య. గండీడ్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కామి వెంకట్ రాములు. మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి జె.వివేకానంద్. ఎరుకలి సంఘం మండల అధ్యక్షులు రెడ్డిపల్లి చెన్నప్ప. ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాగయపల్లి శంకర్. ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కామి సంజీవులు. బద్దుల రాములు. అడ్వకేట్ దొడ్డే రాము. కొమ్ము అనిల్ కుమార్, అశోక్. హస్నాబాద్ కృష్ణయ్య, పసుల మైబు. పెద్దయ్య. డి. చెన్నయ్య. గుముడాల కేశవులు కొప్పుల తప్పి. తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి జరగడం సమాజానికి సిగ్గుచేటు



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 13.** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం. ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం నాడు అత్యవసర పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోరు కృష్ణయ్య హాజరై ఆయన మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవై పైన మధ్యాహ్నం ఒక లాయర్ బూటుతో దాడి చేయడం అనేది సభ్య సమాజం తలదించుకునే చర్యగా భావిస్తున్నామని న్యాయమూర్తికే ఈ విధంగా జరిగిందంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏందని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యను భారత ప్రభుత్వం సుమోటాగా స్వీకరించి తక్షణమే దాడి చేసినటువంటి వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గండీడ్ మండల మాజీ జెడ్పిటిసి జంగాల్ల వెంకటయ్య. డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు చిట్లపల్లి మహేందర్. గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య. గండీడ్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కామి వెంకట్ రాములు. మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి జె.వివేకానంద్. ఎరుకలి సంఘం మండల అధ్యక్షులు రెడ్డిపల్లి చెన్నప్ప. ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాగయపల్లి శంకర్. ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కామి సంజీవులు. బద్దుల రాములు. అడ్వకేట్ దొడ్డే రాము. కొమ్ము అనిల్ కుమార్, అశోక్. హస్నాబాద్ కృష్ణయ్య, పసుల మైబు. పెద్దయ్య. డి. చెన్నయ్య. గుముడాల కేశవులు కొప్పుల తప్పి. తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మ స్వరంతో కుండ బద్దలు కొట్టారు

ఉదయం తిట్టుకున్నారు... సాయంత్రం రాజీ పడ్డారు...



**జడ్చర్ల, అక్టోబర్ 13, ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ ఓ మహిళా నేత స్థానిక కౌన్సిలర్ మీద చిరుబురులాడిన సంఘటన జడ్చర్ల పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా జడ్చర్ల మున్సిపాలిటీ పట్టణంలో వర్షం నీరు వెళ్లేందుకు 14 కోట్లతో మోరి కాల్వల నిర్మాణం కోసం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నేత, రాజు కౌన్సిలర్ మధ్య వివాదం నెలకొనడంతో ఒకరినొకరు తిట్టుకున్నారు. 14వ వార్డుకు చెందిన సదరు మహిళా కాంగ్రెస్ నేత పద్మా లక్ష్మమ్మ గత ఆరు నెలల నుంచి కాంగ్రెస్ పార్టీపై కొంత అసంతృప్తిగా ఉన్నారని, ఆ అసంతృప్తినే ఈ విధంగా కౌన్సిలర్ రాజుపై చూపిందని చాలామంది చెవులు కొరుకుంటున్నారు. సాయంత్రానికి కొందరు పార్టీ నేతలు కలిసి లక్ష్మమ్మ, కౌన్సిలర్ రాజు ను రాజీ చేసినట్లు తెలిపారు.

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను ఉద్యోగం నుండి తొలగించాలి

**కోరుట్ల :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఉద్యోగం నుండి తొలగించి, ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుట్ల పట్టణ అంబేద్కర్ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి పెద్ద పల్లి జిల్లా కలెక్టర్ అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయడానికి అడ్డుకోవడం, కుల వివక్ష చూపడాన్ని వారు తీవ్రంగా ఖండించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ప్రపంచ దేశాలే గౌరవిస్తుంటే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని దళిత సంఘాలు జిల్లా కలెక్టర్ ను కలిస్తే చులకనగా మాట్లాడారని అన్నారు. సుల్తానాబాద్ మండలం లోని ఓ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని ఆయన అడ్డుకోవడాన్ని తప్పుపట్టారు. జిల్లా కలెక్టర్ ను కలవడానికి వెళ్లిన దళితుల పట్ల కూడా ఆయన కుల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ జయంతి ,వర్ధంతి వేడుకలను ప్రభుత్వపరంగా నిర్వహిస్తుంటే పెద్ద పల్లి లో మాత్రం అందుకు భిన్నంగా పూలదండ వేసి చేసుకోవాలని అనడం ఆయన అంబేద్కర్  ను అవమానించడమేనని తెలిపారు. ఆయనపై ప్రభుత్వం విచారణ చేసి కలెక్టర్ ఉద్యోగం నుండి తొలగించి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి,ఉయ్యాల నరసయ్య   సామల వేణుగోపాల్, కండ్లే మైకల్, దామ కొండయ్య, ఉయ్యాల శేఖర్, సిరికొండ రాములు, కండ్లే గంగాధర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి సిపిఆర్‌పై అవగాహన ఉండాలి

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కలెక్టరేట్లో సిపిఆర్ పై అవగాహన సదస్సు**

**జగిత్యాల :** ప్రతి ఒక్కరికి సిపిఆర్ పై అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు.కార్డియో పల్మనరి రిసాసిటేషన్ (సిపిఆర్ )వారోత్సవాలు అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 17వ తేదీ వరకు జరుగుతున్న సందర్భంగా స్థానిక సమీ కృత జిల్లా కార్యాలయాల సముదాయం మీటింగ్ హాల్లో లో సోమవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు సిపిఆర్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ కార్డియాక్ అరెస్ట్ వల్ల చాలా మంది యుక్త వయసులోనే మరణిస్తున్నారని అందరూ సిపిఅర్ పైన అవగాహన కలిగి ఉన్నట్లైతే కార్డియాక్ అరెస్టు వచ్చిన వారిని 10 పర్సెంట్ ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఆనంతరంజిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూఈ వారం రోజులు జిల్లాలో అన్నీ చోట్లా సి పి అర్ పైన విస్తృతమైన అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. డాక్టర్ లవా కుమార్, డాక్టర్ నరేశ్ మన్న క్వీన్స్ తో డెమో చేసి చూపించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అందరీ చేత ప్రతి ఒక్కరూ తన ఆరోగ్యం పట్ల మరియు తోటి వారి ఆరోగ్యం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత, జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు బి.రాజా గౌడ్, ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, డిఆర్డీఓ రఘువరన్ వివిధ జిల్లా అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

## నాగర్ కర్నూలు జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి కోసం వినతి పత్రం అందించిన.

కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్.



**కొల్లాపూర్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల డిసిసి అధ్యక్షులు నియామకాల్లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి కోసం డాక్టర్ పగిడా శ్రీనివాస్. కొల్లాపూర్ పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సీఎం నారాయణ స్వామి మంత్రి జూపల్లి కృష్ణారావు  అచ్చంపేట ఎమ్మెల్యే  చిక్కుడు వంశీకృష్ణ. హాజరు కావడం జరిగినది. ఇట్టి ముఖ్య కార్యకర్తల సమావేశంలో డిసిసి జిల్లా అధ్యక్షుడిగా నాకు అవకాశం కల్పించాలని కోరుతూ నామినేషన్ పత్రాన్ని అందించిన. కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీకి వారి అభిప్రాయం తెలిపారు.

# వృద్ధ దంపతులపై హత్య మరియు హత్యాయత్నం కేసు

### నిందితుడు అరెస్టు బంగారం, నగదు, మత్తు మాత్రలు, మొబైల్ ఫోన్ స్వాధీనం?




**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా, గంగాధర పోలీసు స్టేషన్ పరిధిలోని గర్షకుర్తి గ్రామంలో ఇటీవల జరిగిన వృద్ధ దంపతులపై హత్యాయత్నం, హత్య కేసులో గంగాధర పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు కత్తి శివ ను అరెస్టు చేసి, అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలు మరియు నేరానికి ఉపయోగించిన మత్తు మాత్రలను, సెల్ ఫోన్ ను  స్వాధీనం చేసుకున్నారు.సంఘటన వివరాలు:గర్షకుర్తి గ్రామానికి చెందిన గజ్జల శంకరయ్య అతని భార్య గజ్జల లక్ష్మి, వారు ఒంటరిగా ఉంటున్నారు.వారి ఇంటికి సమీపంలో ఉండే నిందితుడు కత్తి శివ అనునతను అప్పుడప్పుడు వారికి బయట నుండి మందులు, అవసరము ఉండే ఇంటి సామానులు తెచ్చి ఇచ్చి సహాయపడేవాడు. శివ ఈ మధ్య ఆన్ లైన్ లో బెట్టింగ్ లు, పేకాట లాంటి వాటికి అలవాటు పడి, అప్పులు ఎక్కువ అయి, ఖర్చులు, జల్సాల నిమిత్తం డబ్బులు అవసరము గురించి గజ్జల శంకరయ్య మరియు లక్ష్మి లను చంపి, లక్ష్మి మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించాలని పథకం వేశాడు. కానీ వారిని డైరెక్ట్ గా హత్య చేస్తే దొరికిపోయి తనకు శిక్ష పడుతుందని, వారికి తెలియకుండా, వృద్దులు వాళ్ళకే ఏదో అనారోగ్యం వచ్చి చనిపోయారు అని క్రియేట్, చేసి, వాళ్ళు చనిపోయిన తరువాత బంగారం దొంగతనం చేయాలన్న ఉద్దేశ్యముతో, ప్లాన్ ప్రకారం తాను గతంలో ముంబైలో కల్లు దుకాణంలో పని చేస్తున్నప్పుడు, కల్లు దుకాణము యజమాని మత్తు కోసం కల్లులో కలిపే టాబ్లెట్లు ఎవరికి తెలియకుండా దాచుకుని, ప్లాన్ ప్రకారం తేదీ అక్టోబర్ 7, 2025 న శంకరయ్య, లక్ష్మిలకు జ్వరం, జలుబు , దగ్గు మరియు ఒళ్లు నొప్పులు  ఉన్నాయని తెలుసుకొని, వారి ఇంటికి తన దగ్గరున్న మత్తు మాత్రలు ఆ వృద్దుల వద్దకు తీసుకపోయి, ఇవి వేసుకుంటే మీ  జ్వరం, జలుబు, దగ్గు మరియు ఒళ్లు నొప్పులు వెంటనే తగ్గుతాయని నమ్మించి, అ ఇద్దరు వృద్దులు ఒక్కొక్కరు ఆరు మాత్రలు చొప్పున మింగేలా చేశాడు. అవి మింగిన సుమారు రెండు గంటల తరువాత ఆ ఇద్దరు వృద్దులు మత్తులోకి అపస్మారక స్తితిలోకి వెళ్లిన తర్వాత, నిందితుడు వారి ఇంటికి వెళ్ళి, లక్ష్మి మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించి పరారయ్యాడు. అనంతరం అదే రోజు గ్రామంలోని కట్ల శ్రీనివాసాచారి అనే గోల్డ్ స్మిత్ వద్ద ఆ బంగారాన్ని అమ్మి రూ. 1,85,000 నగదు తీసుకున్నట్లు విచారణలో నిందితుడు అంగీకరించాడు. ఆ బంగారం కొన్నటువంటి శ్రీనివాసాచారి వద్ద గతములో కత్తి శివ తన బార్య బంగారు నగలు అమ్మయినందున, అతను నమ్మి, ఆ బంగారం కొని, శివకు డబ్బులు ఇవ్వడం జరిగినది. బంగారం వ్యాపారి ఇచ్చిన డబ్బులు శివ తన అప్పులు తీర్చుకోవడం, పేకాట, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కోసం ఆ డబ్బును ఖర్చు చేసినట్లు తెలిపాడు.  అపస్మారక స్థితిలో ఉన్న వృద్దులు శంకరయ్య మరియు లక్ష్మిని సాయంత్రం ఆసుపత్రికి తరలించగా, అక్టోబర్ 8, 2025 న శంకరయ్య చికిత్స పొందుతూ మరణించాడు. వృద్దురాలు లక్ష్మి ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగా ఉన్నది.